రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ప్రకాశం



జిల్లా వార్తలు

శుక్రవారం | 3-4-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 633 పేజీలు: 2 వెల : రూ.7

# అమరావతికి.. జై

* రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధతపై కందుకూరు ప్రజల హర్షం * ఎన్టీఆర్ సర్కిల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఉత్సవ ర్యాలీ * మారుమోగిన జై అమరావతి నినాదం * ధర్మమే గెలిచింది * విశ్వనగరంగా అమరావతి * సీఎం చంద్రబాబుకు ప్రజలు మద్దతు ఇవ్వాలి * మాజీ ఎమ్మెల్యే శివరాం





**కందుకూరు, ఏప్రిల్ 2 (జాతీయ వార్త):** రాష్ట్ర రాజధాని అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ... కందుకూరు పట్టణంలో గురువారం సాయంత్రం పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో.... కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఉత్సవ ర్యాలీ జరిగింది. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కార్యక్రమం కొనసాగగా... కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ శాసనసభ్యులు దివి శివరాం సహా పలువురు నేతలు పూలమాలలు వేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద శివరాం మాట్లాడుతూ రాజధాని కోసం 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టినా, రాజధానిని అడ్డుకోవాలని చూసినా, చివరకు ధర్మమే గెలిచిందన్నారు. ప్రధానమంత్రి మోడీ సహకారంతో పార్లమెంటు ఉభయ సభల్లో రాజధానికి చట్టబద్ధత ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పట్టుదలతో, భావితరాల భవిష్యత్తు కోసం అమరావతిని విశ్వ నగరంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ప్రజలంతా ఆయనకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు, రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు. కేంద్రం సహకారంతో రాజధాని అత్యద్భుతంగా తయారవుతోందని ప్రశంసించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, నార్నే రోశయ్య, ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, ఐటిడిపి అధ్యక్షుడు షేక్ మున్నా, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, వడ్డేళ్ళ రవిచంద్ర, షేక్ సలాం, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, మహిళా నేతలు తల్లపనేని పార్వతి, శ్రీలక్ష్మి, అత్తంటి శ్రీలక్ష్మి, దాక్షాయణి, మీనా, సృజన, నారాయణమ్మ, సోమమ్మ, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.












జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



## ప్రజా ఫిర్యాదులను తూట్లు పొడుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి




**కందుకూరు, ఏప్రిల్ 2 (జాతీయ వార్త):** ప్రజల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా ఫిర్యాదుల వేదిక కొందరు అధికారుల నిర్లక్ష్యం వలన అపహాస్యం పాలవుతుందని, తప్పుడు సమాచారం ఉన్నతాధికారులకు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని అటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయుసి నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరు మండలం పలుకూరు, మహాదేవపురం కొండముడుసుపాలెం, ఓగూరు పంచాయతీలలో అనుమతినేని లేఔట్లపై సంబంధిత అధికారులను సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరడంతో వెంచర్లకు ఎటువంటి అనుమతులు పంచాయతీ వారు ఇవ్వలేదని ఆయా పంచాయతీల పౌర సమాచార అధికారులు సమాచారం ఇవ్వడం జరిగిందని అన్నారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికలో అనధికార లేఔట్లపై చర్యలు తీసుకుని అందుకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అర్జీ ఇవ్వటం జరిగిందని అన్నారు. అయితే ఇచ్చిన అర్జీపై పరిష్కార మార్గం ఎంతవరకు వచ్చిందని తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 1100 కు ఫోన్ చేయగా ఎండార్స్మెంట్ మీకు ఇచ్చారని, వెంచర్లకు సంబంధించిన యజమానులకు నోటీసులు అందించారని, హెచ్చరిక బోర్డులు వేశారని పొందుపరుస్తూ సమస్య పరిష్కారం చేశామని గ్రీవెన్స్ ఇచ్చిన ఫిర్యాదును క్లోజ్ చేయడం జరిగిందని వారు తెలిపారు. అయితే తనకి ఎటువంటి ఎండార్స్మెంట్ ఇవ్వకుండా, ఇచ్చినట్లు తెలిపి, సమాచార హక్కు చట్టం ద్వారా తనకు ఇచ్చిన సమాచారాన్ని ఎండార్స్మెంట్లో పొందుపరిచి గ్రీవెన్స్ లో సమస్య పరిష్కరించామని చెప్పి తమ విధులను తప్పుదోవ పట్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు. సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు నమ్మి ప్రజా ఫిర్యాదుల వేదికను ఆశ్రయిస్తే ఎవరికో లబ్ధి చేకూర్చాలని ప్రజలను మోసం చేస్తూ అధికారులు ప్రవర్తిస్తున్న తీరు సరికాదని ఆయన అన్నారు. ఒక ప్రక్క పంచాయతీ అనుమతులు లేవని పంచాయతీ అధికారులు తెలుపుతున్న విద్యుత్ శాఖ వారు ఆ అనధికార లేఔట్లకు విద్యుత్ సౌకర్యాన్ని ఎలా ఇచ్చారో చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అగ్రికల్చర్ సంబంధించిన స్థలంలో ఇచ్చిన విద్యుత్ సరఫరాను అక్రమంగా వెంచర్ల యజమానులు సరఫరా తీసుకుంటే విద్యుత్ శాఖ అధికారులు మౌనం వహిస్తున్నారని దాని వెనక మర్మమేమిటో అర్థం కాని ప్రశ్నగా మిగిలిందని ఆయన అన్నారు. సమస్యలను తప్పుదారి పట్టిస్తున్న అధికార యంత్రాంగంపై చట్టపరమైన చర్యలు తీసుకొని మున్ముందు తప్పుడు సమాచారం ఇవ్వకుండా అధికారులకు ఉన్నతాధికారులు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**లింగసముద్రం, ఏప్రిల్ 2(జాతీయ వార్త):** పెద్దపవని గ్రామంలోని జి రామ్ జి కూలీలకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కందుకూరు కౌన్సిలర్లు, మీరా మొహిద్దీన్, అనిల్ కుమార్ ఆర్థిక అక్షరాస్యతపై గురువారం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గురించి అనిల్, మీరమొహిద్దిన్ వివరిస్తూ, సామాజిక భద్రతా పథకాలపై, డిజిటల్ బ్యాంకింగ్‌పై, సైబర్ మోసాలపై, ఆన్లైన్ డిజిటల్ బ్యాంకింగ్ సేవల పై,అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన,అన్ క్లెయిమ్ డిపాజిట్లుపై వివరించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద సంవత్సరానికి 20 రూపాయలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద సంవత్సరానికి 436 రూపాయల ప్రీమియం చేసుకున్నట్లయితే ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినప్పుడు వ్యక్తికి 2 లక్షలు రూపాయిలు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ధనుము మధు, కూలీలు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా రవిశంకర్

**ఉలవపాడు, ఏప్రిల్ 2 (జాతీయ వార్త):** ఉలవపాడు నూతన తహసిల్దార్ ఎఫ్ఏసిగా ఏవి రవిశంకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయపు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిజిఆర్ ఎస్, రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు.



## అమరావతికి చట్టబద్ధతపై..
# ఉలవపాడు మండల ప్రజలు హర్షం



**ఉలవపాడు, ఏప్రిల్ 2 (జాతీయ వార్త):** రాష్ట్ర రాజధాని అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉలవపాడు మండల కేంద్రంలో గురువారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. మోదీ చంద్రబాబు న్యాయకత్వం వర్ధిల్లాలి.. జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు నెల్లూరుపార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి మద్దసాని మహేంద్ర, మండల క్లస్టర్ ఇంచార్జ్ బెల్లం కృష్ణమోహన్ పోలు బోయిన శ్రీనివాసులు, అమరనేని రాములు, దేవినేని హనుమంతరావు, నెలటూరి ఆదాం, జాజుల రవి, తమ్మినేని శ్రీనివాసరావు, కొల్లి అవినాష్, తాతిరెడ్డి పటాన్ షావుల్, బాపనపల్లి సుబ్రహ్మణ్యం, గోత్తుల జనార్ధన్ అమ్మనబ్రోలు రమేష్, దార్ల కోటేశ్వరరావు, ఎస్కే ఖాదర్, ఎస్ కే బాబు, అంచు పోగు వాసు, నాలం పరమేశ్వరరావు, గంటా కృష్ణ, బడితల శివప్రసాద్, షాజహాన్, కత్తి నారాయణ, గంగాధర్, బాపనపల్లి పవన్ కుమార్, పెద్దినేని కొండప నాయుడు, కనకారావు, ఎస్ కే రఫీ, ఎంజి సాజిత్, బత్తిన రమేష్, రాచగర్ల శివకుమార్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా రాజధానిగా అమరావతి

### ❋ టీడీపీ యూనిట్ ఇన్‌చార్జీ ప్రగడ శ్రీనివాసులు



**కందుకూరు, ఏప్రిల్ 2 (జాతీయ వార్త):** అమరావతి చట్టబద్ధత బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల సీనియర్ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి ప్రగడ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఇది రైతుల త్యాగాలకు న్యాయం చేసిన చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ప్రజారాజధాని అమరావతి కోసం 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని ఇచ్చి దేశంలోనే అరుదైన ఉదాహరణగా నిలిచారని తెలిపారు. 1600 రోజుల పాటు నిరంతర పోరాటం చేసిన రైతులు, మహిళల ఉద్యమానికి ఆయన సెల్యూట్ చేస్తూ, ఉద్యమ సమయంలో మహిళలను సైతం వదలకుండా జరిగిన దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని తీవ్రంగా ఖండించారు. గత 12 ఏళుగా రాజధానిపై కొనసాగిన అస్పష్టత రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులపై తీవ్ర ప్రభావం చూపిందని, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని రాజధాని లేకుండా చేసిన గత ప్రభుత్వ విధానాలను ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు వైసీపీ అమరావతికి మద్దతు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిన వైఖరిని ప్రజలు గట్టిగా ఎదుర్కొన్నారని, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే కుట్రలను ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అమరావతి ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చెందేందుకు పునాది పడిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్పం రాష్ట్ర అభివృద్ధికి బలమైన దిశను చూపుతోందని తెలిపారు. అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాదని, ఇది ఐదుకోట్ల ఆంధ్రుల గుండెచప్పుడు, రైతుల త్యాగాలకు ప్రతీక అని స్పష్టం చేశారు. రాజధానిపై జగన్ వక్రబుద్ధి ఎప్పటికీ మారదని, రాష్ట్రానికి న్యాయం చేస్తారనే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శిస్తూ, 'మావిగన్' వంటి ప్రతిపాదనలు ఆయన ద్వంద వైఖరికి నిదర్శనమని అన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం గత ప్రభుత్వ వైఫల్యాలకు గట్టి సమాధానంగా నిలిచిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి సువర్ణ భవిష్యత్ అందిస్తుందని, అమరావతి నిత్యశాశ్వత రాజధానిగా నిలుస్తుందని ప్రగడ శ్రీనివాస్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఇది చారిత్రాత్మక రోజు



**కందుకూరు, ఏప్రిల్ 2 (జాతీయ వార్త):**ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చారిత్రాత్మక రోజు అని, దుష్టుల నుంచి అమరావతి రాజధానికి రక్షణ కల్పించిన శు భదినమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మధుబాబు అన్నారు. పార్లమెంట్లో అమరావతి చట్టబద్ధత బిల్లుకు సహకరించిన పీఎం నరేంద్రమోడికి, కేంద్రమంత్రి అమిత్ షా, లోక్సభకు ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో త్వరలో అద్భుత నగరం ఆవిష్కరణ కాబోతోందని, మార్చి సీమాంధ్రుల కలల రాజధాని అమరావతి ప్రపంచం మెచ్చిన నగరంగా అవతరించబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని కోసం, ఆ ప్రాంత రైతుల కోసం పోరాడిన మంత్రి నారా లోకేశ్కు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ఐక్యతకు, రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు చెప్పారు. అమరావతి ప్రాంత మహిళలు, రైతుల త్యాగాలు వృథా కాలేదని, జగన్ ఎన్ని జన్మలెత్తినా అమరావతిని టచ్ చేయలేరని, మొన్నటి వరకూ మూడు ముక్కలాట ఆడిన జగన్, ఇప్పుడు ప్లాన్ బి అని మరో కుట్ర పన్నాడని విమర్శించారు. అసెంబ్లీలో అమరావతికి అనుకూలంగా వీళ్ల తీర్మానం, రేపు నేను గెలిస్తే ఇదే దిదే అఅసెంబ్లీలో అమరావతికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తానని అంటున్నారని, జగన్ తలకిందులు తపస్సు చేసినా అమరావతిని కదిలించలేరని, పిచ్చోడి చేతిలో ఎవరూ రాయి పెట్టరని ఆయన ఎద్దేవా చేశారు. అమరావతికి జగన్ వ్యతిరేకి అని మరోసారి రుజువైందన్నారు. వైసీపీకి, జగన్కు రాష్ట్ర ప్రజల గురించి, యువత గురించి, వారి భవిష్యత్తు గురించి ఆలోచనే దోచుకోవడం, దాచుకోవడమే తప్ప వారికి పాలన తెలియదని, మధుబాబు అన్నారు

## జై ఆంధ్రలో ఉపాధ్యాయులు

**లింగసముద్రం, ఏప్రిల్ 2(జాతీయ వార్త):** పార్లమెంట్లో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జై అమరావతి జై ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పాఠశాల ఆవర ణలో జరిగిన కార్యక్రమంలో కేకును కట్ చేసి అమరావతి రాజధాని గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఇకనుండి అమరావతి కొన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండయ్య, శేషారావు, వెంక టేశ్వర్లు, ప్రభాకర్, సుధాకర్, కృష్ణకుమార్, చంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.








## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు, ఏప్రిల్ 2 (జాతీయ వార్త):** నంద్యాల జిల్లా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి కుమారుడు జనార్ధన్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమార్తె సనాతని వివాహ వేడుకహైదరాబాద్ లోని జేఆర్సీ కన్వెన్షన్ లో గురువారం ఉదయం జరిగింది. పలువురు నేతలతో కలిసి... కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్

కందుకూరు, ఏప్రిల్ 2 (జాతీయ వార్త): మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం కందుకూరు నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. లింగసముద్రం మండల వైయస్సార్సీపి అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి, రాజేశ్వరి ఏకైక పుత్రిక శరణ్య, సురేష్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అలాగే ఒంగోలు లో వలేటివారిపాలెం మండలం సీనియర్ నాయకుడు కాకు వెంకటస్వామి కుమారుడు రవికుమార్, సుజాతల కుమారుడు అఖిల్ కుమార్, దివ్య రాణి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఉలవపాడు మండలం చాగోళ్లు గ్రామం ఇందిరా నగర్‌లో ఊట్ల శంకరరావు, రాజేశ్వరిల కుమారుడు వేణుగోపాల్, స్వాతిల వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూ వరులకు తన ఆశీర్వచనాలు అందించారు. ఆయన వెంట తోకల కొండయ్య, ఎంపిపి పెన్నా కృష్ణయ్య, షేక్ రఫీ, గంగిరెడ్డి, కిషోర్ తదితరులు ఉన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546